# బస్సాయణం

-మడగల రవిచంద్ర

నేను ఈరోజు కరెక్ట్ టైమ్‌కే చేరుకొన్నాననిపించింది. నాతోపాటు ఎక్కే నా పక్కతన్నడిగి బస్సు ఇంకా వెళ్ళలేదని నిర్ధారించుకొన్నాను.

"కలవవలసిన మిస్ సయినా మిస్సవు గాని, బస్సుని మాత్రం మిస్సవ్వకు" అంటారు నా స్నేహితులు.

నిజమే బస్సులు ఓ పట్టానరావు, వచ్చినా సక్రమంగా ఎక్కగలమా? లేదా అన్నది ఓ ప్రశ్న. ప్రతీ బస్సు నిండు గర్భిణిలా కలకలలాడుతూ ఉంటుంది.

మరి కండక్టర్ పరిస్థితి అయిలే చెప్పక్కర్లేదు. మహా సముద్రాన్ని ఈదే గజ ఈతగాడులా జనం మధ్య నుంచి కదుల్తూ ఉంటాడు. "పేషెన్స్ ఈజ్ వెరీ ఇంపార్టెంట్ ఫర్ మెన్" అన్నది కండక్టర్‌ను చూస్తే నిజమేనన్పిస్తుంది.

బస్సు ఎక్కే వాళ్ళలో రెండు రకాల వాళ్ళుంటారు! ఉన్న అరగంటలో ఏదో విధంగా సర్దుకుపోదాములే అనుకొనేవాళ్ళు కొందరూ, అనుకోనివాళ్ళు కొందరూ.

ఈ రెండో రకం వాళ్ళ వల్లే బస్సుల్లో రోజూ ఏదో ఒక పోట్లాట! పోట్లాటలో నేనెప్పుడూ ప్రేక్షకుణ్ణే! కలగజేసు కొన్నామా, మనల్ని పాత్రధారిని చేసేస్తారు.

సాధారణంగా మనకెందుకులే అని ఊరుకునే మనస్తత్వం నాది! అలా అని పక్కనం జరుగుతోన్నా బొత్తిగా పట్టించుకోని రకం కాదులెండి!

"ఆగదు ఏ బస్సు నీకోసం, ఆగితే సాగదు నీ పయనం" ఎవరో స్టూడెంట్ కాబోలు పాడుతున్నాడు. కండక్టర్‌ను ఇమిటేట్ చెయ్యడం దగ్గర్నుడీ, అమ్మాయిల్ని ఏడిపించేంత వరకూ ఇవే వారికి కాలక్షేపం బస్సులో.


"నువ్వెక్కవలసిన రైలు ఓ జీవితకాలం లేటు"లా వచ్చి ఆగింది. బస్సు! దిగే వార్ని దిగనీకుండా ఎక్కేవాళ్ళు ఎక్కుతున్నారు.

"ఏం తండ్రులూ నన్ను దిగనివ్వరా" ముసలాయన అభ్యర్థనను ఎవ్వరూ పట్టించుకొన్నట్టులేదు.

మేమేమైనా తక్కువ తిన్నామా... మేమడుగు పెట్టని ప్రాంతముందా అన్నట్టు మగవారికి దీటుగా, పోటీగా ఆడవాళ్ళు కూడా బస్సెక్కుతున్నారు.

"దొంగ సచ్చినోడా! నీకు అక్కా చెల్లెల్లు లేరా" ఎవరో పల్లె పడుచు, ఎవరో స్టూడెంట్స్ తిడుతోంది.

ఆ.. మా కవి మామూలే అన్నట్టు వాళ్ళు ఆ పిల్ల



మాటలు ఎవరూ పట్టించుకొన్నట్టు కన్పించలేదు.

"పదండి ముందుకు పదండి తోసుకుపోదాం పైపైకి' అన్నట్టు తోటి ప్రయాణికులందరూ బస్సెక్కేస్తారు! ఇప్పుడు నావంతు వచ్చింది... తప్పదు కదా!

"మీరు మా సీట్లో కూర్చున్నారెందుకు" స్త్రీల సీట్లో కూర్చొన్నతన్ని ఆవిడెవరో అడుగుతోంది.

"స్త్రీలు అని రాసి ఉంటే మాత్రం సీట్ ఇచ్చేయాలటండీ." అతను వాదనేసుకున్నాడు.

అడిగినావిడ వాదించడానికి ఓపికలేదేమో... నోర్మూసు క్కూర్చుంది!

"ఏమ్మా, అంత బస్సు పడనిదానవి ఎందుకెక్కావ్?' ఎవరో వాంతి చేసుకొన్నట్టుగా ఉంది, కిటికీ తెరుస్తూ

రాగ్గా అంటున్నాడు.

మొత్తం కిటికీలన్నీ మూసేస్తారు ఏమిటో" ఆవిడకి దురుగా కిటకీ ప్రక్కన కూర్చొన్నతను ఆవిడ ఎక్కడ వమీద వాంతి చేసుకొంటుందేమోనని సీటిచ్చినట్టు ్డు... లేకపోతే ఇటువంటి ప్రయాణాల్లో ఎదుటి ళ్ళకు సీటు ఇచ్చే దయాయులు ఎవరుంటారు?

ఆదిలోనే హంసపాదన్నట్లు ఎక్కిన పావుగంటలోనే దటి రైల్వే గేటు పడింది.


"పల్లీలు...పల్లీలు...పల్లీలు...పల్లీలు" అని అరుస్తూ ుగైదుగురు కుర్రాళ్ళు బస్సువంక పరిగెత్తుకొచ్చారు!

"నాన్నా అవికొనునాన్నా" కిటకి దగ్గర కూర్చున్న ాడు తండ్రిని అడుగుతున్నాడు.

"వద్దుబాబూ అవి తినకూడదు" తండ్రి సమాధానం.

ఆ పిల్లాడు ఏడుపు లంకించుకొన్నాడు. విక్రమార్కుడి పట్టుదలేమో చివరికి వాణ్ణి తిట్టుకొంటూ అతడికి కొనకతప్పలేదు! వాడికి చెప్పే రీతిలో చెప్తే వినేవాడేనేమో కానీ, అతడికి ఓపిక ఉన్నట్టు కన్పించలేదు.

ఆ చుట్టు పక్కల ఇళ్ళేవీ కన్పించడం లేదు. వాళ్ళకి ఇదే జీవనాధారంలా ఉంది. బస్సు ఆగితేనాలుగు డబ్బులొస్తాయి, లేకపోతేలేదు.



"పల్లీల కుర్రాడు తన చేతి పల్లీ జంగిడితో పైకొస్తున్నాడు. బయటున్నప్పుడు కొనలేని వాళ్ళు లోపలి కొస్తే మాత్రం కొంటారా."

కండక్టరతన్ని ఏదో అంటున్నాడు, కండక్టర్‌కి పల్లీలు ఇస్తున్నట్టున్నాడు. ఉద్యోగం కోసం లంచమిస్తున్న నిరుద్యోగిలా కన్పించాడా కుర్రాడు.

"కాదేదీ లంచానికనర్హం" అన్నట్టు కండక్టర్ తీసుకొంటున్నాడు.

కొన్ని పల్లీలు ఇస్తే అన్ని పల్లీలు అమ్మొయ్యొచ్చన్న ఆశ ఆ కుర్రాడి కళ్ళల్లోద్యోతకమైంది! కాని మరో రెండు నిముషాల్లో లంచమిచ్చినా ఉద్యోగం దొరకని వాడిలాగా నిరాశగా దిగిపోయాడు.

"సోఢా...సోడా..."

వాడొక్కడే తక్కువయ్యాడు అయినా ఇంత ఉదయాన్నే సోడాలు ఎవరు తాగుతారని అమ్ముతున్నాడో నాకర్థం కాలేదు.

"ఏ సోడా"

పిల్చిందే తడవు "ప్రష్" ంటూ సోడా కొట్టేసాడు.

మొదట వాంతి చేసుకొన్నావిడ కిటికీలోంచి మొహం కడుక్కొంటోంది. ఇంత ఉదయాన్నే సోడాలు ఎందుకమ్ముతున్నాడో నాకర్థమైంది.

కాసేపటికి రైలు వెళ్ళిపోయింది. గేటు పైకెత్తుతున్నారు.

క్రిందికి దిగిన వాళ్ళంతా తిరిగి ఎక్కుతున్నారు. ఆ కాసేపటికే దిగడాలూ...ఎక్కడాలూ...ఏమిటో... నాకిప్పటికీ అర్థంకాని ప్రశ్న!

"అబ్బా! కాలు తొక్కేసావు కదా నాయనా" ముందున్న ముసలావిడ తన కాలు తొక్కినతన్ని తిడుతోంది.

"ఏం మామ్మా ముందుకెళ్ళి సర్దుకోవచ్చుగా. నువ్వు ఇక్కడే?" వెటకారంగా జవాబు చెప్పాడు.

"ఏం నాయనా వయసులో ఉన్నావు లోపలికెళ్ళి సర్దుకోవచ్చుగా" అతనికేమీ తక్కువ కానట్టుగా జవాబు చెప్పిందావిడ.

"నెల్లిమర్ల ... నెల్లిమర్ల...! నెల్లిమర్ల దిగేవాళ్ళు ముందుకిరండి"


"కండక్టర్ గారూ, నా టిక్కెట్టు చిల్లరండీ" టిక్కెట్టు చూస్తూ తన సంచిలోకి చెయిపెట్టాడు.

"చిల్లర లేదండి. అంతా మీకే ఇచ్చేసాను" కండక్టర్ సంచీని చూస్తూ చెప్పాడు. అతడికి కండక్టర్ మీద అనుమానంలా ఉంది.

కండక్టర్ సంచిలో కాసేపు వెదికి అర్ధ రూపాయి ఉందే తీసిచ్చాడు. చిల్లరడిగినతను అయిష్టంగానే తీసుకొని బస్సు దిగాడు.

"సర్దుకోండి సార్. మామ్మా మీరు... ఆ లేడీస్ సైడ్

# పరిచయం



పేరు : మడగల రవిచంద్ర
విద్యార్హతలుః డిప్లొమా ఇన్ మెటలర్జి
వయస్సు : ఇరవై సంవత్సరాలు
నివాసం :విజయనగరం
అలవాట్లు : మంచి సినిమాలు చూడటం, మంచి పుస్తకాలు చదవడం...

-ఎమ్.రవిచంద్ర
తండ్రిఃఎమ్. సన్యాసిరావు
ఇ.నం.23-10-17, చిన్నిపల్లివారి వీధి
విజయనగరం-535 002.



## నిజాయితీ

"మా అబ్బాయి బంగారు ఉంగరాన్ని మింగేశాడు - ఆపరేషన్ చేసి తీయాలంటున్నారు. డాక్టర్ కైలాసాన్ని నమ్మొచ్చా" అడిగాడు రామయ్య పొరిగింటి పుల్లయ్యను.

"బ్రహ్మాండంగా నమ్మొచ్చు - ఆయన నిజాయితీ పరుడు దొంగతనం చేయడు లెండి" పుల్లయ్య భరోసా ఇచ్చాడు.

-నూతికట్టు రవి
65-16-17,ద్వారకానగర్,
కాకినాడ-3.

సర్దుకొండమ్మా" కండక్టర్ ప్రయాణికుల్ని సర్దుతున్నాడు!

ఆ చిల్లరడిగినతని చూపుల్ని పట్టించుకొన్నట్టు కన్పించ లేదు. అతని కవి మామూలే, అవన్నీ పట్టించు కొంటే జాయినయినా మర్నాడే ఉద్యోగం మానేసి ఉండేవాడు.

"గురూ గార్వూ పేపరోసారిస్తారా?" ఎదురాయన్ని నా ప్రక్కతను అడుగుతున్నాడు.

ఆయనో సారీయన్ని ఎగాదిగా చూసి మరీ పేపరిచ్చాడు.

ఏదో అయిష్టం అతని చూపుల్లో స్పష్టంగా కన్పించింది. నేనందుకే ఇలాంటి ప్రయాణాల్లో పేపర్లు కొనను!

నార్ల వెంకటేశ్వరరావు గారన్నట్టు పుస్తకాలు మన సొంత బిడ్డల్లాంటివి వాటిని ఇంకొకళ్ళకి ఇవ్వడానికి మనసొప్పదు.

మరికొంతసేపుంటే పేపరు చేతులు మారి, సీట్లు మారుతుందని నా ఎదురాయన "నా స్టేజి దగ్గరపడింది' అంటూ పేపర్ని పట్టి, పట్టి చదువుతోన్న నా పక్కాయన దగ్గర్నుండి దాదాపు లాక్కున్నంత పనిచేశాడు.

"గుర్ల దిగేవాళ్ళు ముందుకురండి" కండక్టర్ అరుస్తున్నాడు.

నా ముందాయన స్టేజీ కాబోలు ఆయన దిగడానికి లేవగానే నా పక్కనే నించున్నతను నన్ను తోసుకొంటూ వెళ్ళి ఆ సీట్లో కూర్చొన్నాడు.

శవాల కోసం చూసే రాబందుల్లా ఏ స్టేజీలో ఏసీటు ఖాళీ అవుతుందోనని చూడటం మాలాంటి ప్రయాణికులకు మామూలే.

"అబ్బా! మీద పడిపోతున్నారేంటండీ, కాస్త దూరంగా నుంచోవచ్చు గదా?" తనకాలు తొక్కిన స్టూడెంట్‌ని కసురుకుంది పోనీ టెయిల్ అమ్మాయి.

"నేనిక్కడ మీద పడ్డాను, నువ్వే ముందుకు జరగొచ్చుగా" అతని గరుకు సమాధానం.

అతని సభ్యతంతా మాటల్లోనే తెలిసింది కాబోలు, ఆ అమ్మాయే ముందుకు జరిగి నుంచొంది.

ఈ ప్రయాణాల్లో మనం ఎదుటి వాళ్ళున్నారన్న స్పృహ కోల్పోతే తప్ప ప్రయాణం చేయలేం.

లేడిస్ సీట్లలో కూర్చొని లేడిసొచ్చినా లేచి సీటివ్వని కొందర్ని చూస్తే ఈడ్చి తన్నాలన్పిస్తుంటుంది! నేనేం బి మెన్స్ లిబ్ సపోర్టర్ని కాదండోయ్ ఎంతయినా బస్సుల్లో రోజూ వాళ్ళు సీట్లకోసం పడ్తోన్న పాట్లని ప్రత్యక్షంగా చూస్తోన్న వాణ్ణి కాబట్టి! నా మద్దతు ఆడవాళ్ళకే ఇస్తాను.

ఇంతలో గతుకులో పడింది బస్సు.

ఆ కుదివుకి తూలి తనమీద పడ్డ అబ్బాయిని పోనీటెయిల్ అమ్మాయి తిడ్తోంది.


ఆ అమ్మాయి పరిస్థితిని చూసి నేను లేచి సీటిచ్చాను.

ఆ అమ్మాయి ఆనందంగా 'థాంక్స్' చెప్పి కూర్చొంది.

ఏదో నా స్టేజీ దగ్గరపడిందని సీటిచ్చాను గాని రోజూ సీటుకోసం బాధపడే నేను ఒకరికి సీటిస్తానటండీ...ఎంతైనా నేనూ 'సగటు మగ ప్రయాణికుణ్ణే' కదా!

❋

## 'హీరోయిన్'గా గోవింద



**హాలీవుడ్** చిత్రం 'మిసెస్ డౌట్ ఫైర్' సూపర్ హిట్టయిన సంగతి అందరికీ తెలుసు. ఆ చిత్రం ఇన్స్పిరేషన్‌తో తెలుగులో 'మేడమ్' వచ్చింది. ఇప్పుడు హిందీలో 'ఆంటీ' అనే పేరుతో చిత్రం రాబోతోంది. 'ఆంటీ'గా గోవింద నటిస్తున్నాడు. గోవింద అన్నయ్య కీర్తికుమార్ దర్శకత్వం వహిస్తున్నాడు. డాన్సలకు పెట్టింది పేరయిన హీరో గోవింద ఇలా ఆడవేషంలో ఎంత వరకూ రాణించి మెప్పిస్తాడో చూడాల్సిందే. 'కూలీ నెం 1' విజయం సాధించడంతో గోవింద మరింత ఉత్సాహంగా ఉన్నా డిప్పుడు. రాబోయే అతని చిత్రం 'గాంబ్లర్' కూడా హిట్ కావచ్చనే అనుకుంటున్నారు.

-మౌర్య.